## క్లుప్తంగా

### అగ్ని ప్రమాద బాధితులకు చేయూత



బాధితులకు దుప్పట్లు, నిత్యావసర సరుకులు అందిస్తున్న శ్రీనివాసరావు

గొలుగొండ: గుండిపాలలో గ్యాస్ లీకేజీతో ఇళ్లు కాలిపోయి సర్వం కోల్పోయిన బాధితులకు వైఎస్సార్‌సీపీ నర్సీపట్నం సీనియర్ నాయకుడు వీరమాచినేని శ్రీనివాసరావు సోమవారం దుప్పట్లు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. సర్పంచ్ జాగు రాము, గ్రామ సీనియర్ నాయకుడు రామకృష్ణ ఆధ్వర్యంలో బాధితులు రాజుబాబు, తాతాలకు వీటిని అందించారు. ప్రభుత్వ సాయం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

### లలితాదేవికి వెండి కిరీటం బహూకరణ



అమ్మవారిని దర్శించుకుంటున్న వేచలపు కామేశ్ దంపతులు

మాడుగుల రూరల్: చీడికాడ మండలం అప్పలరాజుపురంలో లలితాదేవి అమ్మవారికి ఖండివరం గ్రామానికి చెందిన వేచలపు కామేశ్, కృష్ణవేణి దంపతులు వెండి కిరీటాన్ని సోమవారం బహూకరించారు. శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా రూ.40 వేల విలువ చేసే 350 గ్రాముల వెండి కిరీటం అందజేశారు. మాజీ సర్పంచ్ సుంకర శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

### పాడి రైతుల ఆర్థికాభివృద్ధికి కృషి



గునుపూడిలో అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజరు రేవతి

నాతవరం: జగనన్న పాల వెల్లువలో భాగంగా ఏర్పాటు చేస్తున్న అమూల్ పాల కేంద్రం ద్వారా పాడి రైతులకు అనేక సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుందని అమూల్ సూపర్‌వైజరు రేవతి తెలిపారు. గునుపూడి, పెదగొలుగొండపేట గ్రామాల్లో సోమవారం పాడి రైతులకు అవగాహన కల్పించి పాల కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగా విడతల వారీగా అమూల్ పాల కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఇప్పటికే పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన పాల కేంద్రాలు ద్వారా క్రమేపి పాల ఉత్పత్తి పెరుగుతుందన్నారు. పాడి రైతుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఏపీఎం మర్రి లక్ష్మి, గునుపూడి ఎంపీటీసీ పోలుపర్తి వెంకటరమణ, మాజీ సర్పంచ్ పోలుపర్తి చిట్టిబ్బాయి పాల్గొన్నారు.

### భక్తిశ్రద్ధలతో అంబలం పూజ



గుమ్మాళ్లపాడులో పూజలు చేస్తున్న దృశ్యం

రావికమతం: మర్రివలస, గుమ్మాళ్లపాడు గ్రామాల్లో ఆదివారం రాత్రి దుర్గాదేవి అంబలం పూజ ఘనంగా జరిగింది. కార్యక్రమానికి భవానీభక్తులు పెద్ద ఎత్తున హాజరై పూజలు చేశారు. భవానీ నామస్మరణతో మారుమోగాయి.

కె.కోటపాడు: చౌడువాడలో భవానీ అంబలం పూజా కార్యక్రమాన్ని ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. భవానీ మాలధారణ భక్తుడు కోమార పవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అరటిబోదెలతో హంస వాహనం రూపంలో ఏర్పాటు చేసి దుర్గాదేవి, ఈశ్వర, వినాయక మండపాలు ఆకట్టుకున్నాయి. గురుస్వాములు కొత్తూరు బాపనయ్య, గేదెల రాజబాబు, అమరపల్లి రామారావు, చల్లపల్లి పద్మ, కేశవరపు లక్ష్మి పర్యవేక్షించారు.



చౌడువాడలో పూజలు చేస్తున్న భక్తులు

# ప్రతి పేదవాడికీ నాణ్యమైన వైద్యం

- జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలకు విశేష స్పందన
- కార్పొరేట్ ఆస్పత్రులకు సమస్యాత్మక కేసుల రిఫర్



నాతవరం: డి.యర్రవరంలో ఆరోగ్య సురక్ష బ్రోచర్లు ప్రదర్శిస్తున్న రోగులు, ప్రజాప్రతినిధులు, అధికారులు



దేవరాపల్లి: ముషిడిపల్లిలో పౌష్టికాహార స్టాళ్లను పరిశీలిస్తున్న ఎంపీపీ రాజేశ్వరి, బూరె బాబూరావు

**దేవరాపల్లి:** జగనన్న ఆరోగ్య సురక్షతో గ్రామాల్లోనే ప్రతీ పేదవాడికి నాణ్యమైన వైద్య సేవలందిస్తున్నారని ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు బూరె బాబూరావు తెలిపారు. సోమవారం ముషిడిపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని వారు సందర్శించారు. ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్ పి.సాయికృష్ణ, ఆర్థోపెడిక్ పి.ఎస్.వి. సాకేత్, జనరల్ వైద్యులు ఇ. పూజ్య మేఘన, బి. హారిక 332 మందికి వైద్య సేవలందించారు. 509 మందికి ల్యాబ్ టెస్టులు చేశారు. ఎంపీడీవో సిహెచ్. సుబ్బలక్ష్మి, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ జి. సంతోషినళిని, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆదిలక్ష్మి, సర్పంచ్‌లు మతల దేముడమ్మ, గంధం రామకృష్ణ, బండారు గోవింద, బొడ్డు పెద అప్పారావు, బొడ్డు నారాయణమూర్తి, చీపురుపల్లి శ్రీరామమూర్తి, మతల వెంకునాయుడు, పోతల సత్యం పాల్గొన్నారు.

**మాడుగుల:** జగనన్న ఆరోగ్య సురక్ష నిరుపేదల పాలిట సంజీవనిగా మారిందని ఎంపీపీ వేమవరపు రామధర్మజ, వైస్ ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్ అన్నారు. సోమవారం సత్యవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని వారు పరిశీలించారు. ఈ శిబిరంలో వైద్యాధికారులు మాలెంనాయుడు, వై. నాగదివ్యలతోపాటు మరో నలుగురు వైద్యాధికారులు 350 మందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆప్తాలమిస్ట్ నాగలక్ష్మి 105 మందికి కంటి పరీక్షలు చేసి, 15 మందికి ఉచితంగా కళ్లద్దాలు అందజేశారు. ఐసీడీఎస్ సీడీపీవో శ్రీదేవి ఆధ్వర్యంలో పౌష్టికాహార స్టాళ్లు ప్రదర్శించారు. ఎంపీడీవో మీనాకుమారి, పంచాయతీ కార్యదర్శులు విశాలక్ష్మి, నాగేశ్వరరావు, వెచ్చా రమేష్, ఎంపీటీసీ తలారి అప్పారావు, సర్పంచ్ జెర్రిపోతుల నాగమణి, ఉప సర్పంచ్ ఒమ్మలి పెంటయ్య, మాజీ ఉప సర్పంచ్ శనివాడ వెంకటరమణ, వైఎస్సార్ సీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇందుకూరి నాగరాజు, జనపరెడ్డి అప్పారావు, గోకేడ అప్పలనాయుడు, కాళ్ల రాజు, గెంజి గోపాలకృష్ణ, యలమంచిల రమణ, సూపర్‌వైజర్ పి. చిన్నమ్మలు, కార్యకర్తలు, జయమ్మ, అనురాధ, హైమావతి, రమ, నాగమణి, సూర్యకాంతం పాల్గొన్నారు.

**గొలుగొండ:** ఏఎల్‌పురంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. 390 మంది రోగులకు వైద్యాధికారులు పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా నర్సీపట్నం ఏఎంసీ చైర్మన్ చిటికెల భాస్కర నాయుడు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, సర్పంచ్ లోచల సుజాత, వైస్ ఎంపీపీ సుర్ల బాబ్జి మాట్లాడుతూ గ్రామాల్లో పేదలకు వైద్య సేవలు అందించడం హర్షణీయమన్నారు.

**రావికమతం:** చినపాచిలలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి 447 మంది హాజరయ్యారు. వారందరికీ ఆర్థోపెడిక్ వైద్యుడు శ్రీనివాసరావు, జనరల్ ఎండీ హిమబిందు, వల్మనోలజిస్ట్ శ్రీరజని, రావికమతం, కొత్తకోట పీహెచ్‌సీ వైద్యాధికారులు దుర్గాప్రసాద్, విజయ్‌కుమార్ వైద్య సేవలందించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషకాహార స్టాళ్లను ప్రదర్శించారు.

**కె.కోటపాడు:** మర్రివలసలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. లంకవానిపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారి శైలజ ఆధ్వర్యంలో మర్రివలస, శృంగవరం, కొత్తభూమి గ్రామాలకు చెందిన 289 మందికి ఆప్తాలమిస్ట్, ఈఎన్‌టీ, జనరల్ ఫిజీషియన్ వైద్యులు సుబ్రహ్మణ్యం, సాయిప్రియ, శ్రావణి పరీక్షలు చేసి ఉచితంగా మందులను అందించారు.



కె.కోటపాడు: మర్రివలసలో వైద్య పరీక్షలను నిర్వహిస్తున్న వైద్యులు



రోలుగుంట: శిబిరంలో రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యురాలు ధనలక్ష్మి



రావికమతం: రోగిని పరీక్షిస్తున్న ఎముకుల వైద్యనిపుణుడు శ్రీనివాస్

సర్పంచ్ పొంతపల్లి అప్పలనర్సమ్మ, వైఎస్సార్‌సీపీ మండల ప్రధాన కార్యదర్శి ద్వారపూడి శ్రీనివాస రావు, మాజీ సర్పంచ్ కోటాన సూరిదేముడు, పొంతపల్లి రవినాయుడు పాల్గొన్నారు.

**రోలుగుంట:** తహసీల్దార్ కె.వరహాలు ఆధ్వర్యంలో కొంతలం ఎంపీపీ పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సర్పంచ్ కుంచండి వంశీ రవీంద్ర, మాజీ సర్పంచ్ హరిబాబు ప్రారంభించారు. 404 మంది రోగులకు రోలుగుంట, బుచ్చింపేట పీహెచ్‌సీ వైద్యులు ధనలక్ష్మి, పి.శ్రీనివాసరాజు, ఎముకల వైద్య నిపుణుడు నందకిశోర్, కంటి వైద్యనిపుణురాలు పంచాడ రేవతి పరీక్షించారు. వీరిలో తొమ్మిది మందిని శస్త్ర చికిత్సకు ఎంపిక చేసి కేజీహెచ్‌కు, నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి రిఫర్ చేశారు. ఐసీడీఎస్, ప్రకృతి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో స్టాళ్లను ప్రదర్శించారు. మహిళా సంరక్షణ కార్యదర్శులు జి. వరలక్ష్మి, సౌజన్య, లక్ష్మీదేవి, తదితరులు సహాయ సహకారాలు అందించారు.

**నాతవరం:** డి.యర్రవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎంపీటీసీ ఇనపసప్పల పుష్ప ప్రారంభించారు. ఈ శిబిరంలో 450 మంది రోగులను వైద్యాధికారులు ప్రసన్న, పద్మప్రియ, రాజేష్ నాయుడు పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎంపీడీవో హనుమంతరావు, సర్పంచ్ ఇనపసప్పల సత్యవతి, గ్రామ కమిటీ అధ్యక్షుడు సబ్బవరపు సత్యనారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

**చోడవరం:** సర్పంచ్ శీరంరెడ్డి వెంకటరమణ ఆధ్వర్యంలో లక్కవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 430 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఈ శిబిరాన్ని వైఎస్సార్‌సీపీ వైద్యుల విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బండారు సత్యనారాయణ, కార్యదర్శి డాక్టర్ దేవరపల్లి రవి పరిశీలించారు. ఎంపీపీ గాడి కాసు, ఎంపీడీవో శ్యామ్‌సుందర్, ఈవోపీఆర్డీ చైతన్య, సచివాలయ మండల కన్వీనర్ పతివాడ అప్పారావు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

**మాకవరపాలెం:** రాచపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 460 మంది రోగులకు స్థానిక వైద్యులతోపాటు స్పెషలిస్టు వైద్యులు పరీక్షించారు. మరో 18 మంది రోగులకు మెరుగైన చికిత్సలు అవసరమని గుర్తించారు. ఈ శిబిరాన్ని ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, జెడ్పీటీసీ పెట్ల సత్యవేణి పరిశీలించారు. వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బొడ్డు గోవిందరావు, తహసీల్దార్ ప్రసాదరావు, ఎంఈవో మూర్తి, సచివాలయ మండల కన్వీనర్ రమణ, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి నాగేశ్వరరావు, నాయకులు పెట్ల భద్రాచలం, దొరబాబు పాల్గొన్నారు.



లక్కవరంలో శిబిరాన్ని సందర్శించిన వైద్యుల విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సత్యనారాయణ



మాడుగుల: సత్యవరంలో కళ్లద్దాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ రామధర్మజ



మాడుగుల: సత్యవరంలో పౌష్టికాహార స్టాళ్లు పరిశీలిస్తున్న వైస్ ఎంపీపీ రాజారామ్



గొలుగొండ: రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారులు

### 19న వైఎస్సార్‌సీపీ విస్తృత స్థాయి సమావేశం

**మాడుగుల:** మోదకొండమ్మ ఆలయానికి వెళ్లే దారిలో బసవరామ పరమేష్ గౌస్ వద్ద ఈ నెల 19న మండల స్థాయిలో వైఎస్సార్‌సీపీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్టు పార్టీ మండలాధ్యక్షుడు తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్ తెలిపారు. సోమవారం సత్యవరంలో ఆయన మాట్లాడారు. మండలంలో ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జులు, పార్టీ నాయకులు, పాల సంఘం అధ్యక్షులు, కార్యకర్తలు, గృహసారధులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు విధిగా హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని తెలిపారు.

### నాన్ షెడ్యూల్ గిరిజనులను గుర్తించాలని వినతి



ఏవోకు వినతిపత్రం అందజేస్తున్న బీఎస్పీ నాయకులు, మైదాన ప్రాంత గిరిజనులు

**నర్సీపట్నం:** నాన్ షెడ్యూల్ ఆదివాసీ గ్రామాలను ఐటీడీఏలో విలీనం చేయాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి బి.నాగరాజు డిమాండ్ చేశారు. బీఎస్పీ ఆధ్వర్యంలో మైదాన ప్రాంత గిరిజనులు ఆర్డీవో కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయం ఏవో సూర్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ నాతవరం, గొలుగొండ మండలాల్లో మైదాన ప్రాంత గిరిజనుల ఇబ్బందులను పరిగణలోకి తీసుకుని ఐటీడీఏలో విలీనం చేయాలన్నారు. పార్టీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వాడపల్లి సంజీవ్, కన్వీనర్ కొల్లు గంగాధర్, చిరంజీవి, పార్టీ జిల్లా కన్వీనర్ ఎం.ఆనంద్, సూరిబాబు, అచ్చిరాజు, నవీన్, నూకరాజు, సత్యనారాయణ, ఏపీ ఆదివాసీ సంఘం నాయకురాలు దేవి, మోహన్, శ్రీను, కుమార్ పాల్గొన్నారు.

### ఆర్టీసీ బస్సు ఢీకొని ఆవుపెయ్య మృతి

**చోడవరం రూరల్:** మండలంలోని వెంకన్నపాలెం సమీపంలో సోమవారం సాయంత్రం రోడ్డు ప్రమాదంలో ఆవుపెయ్య మృతి చెందింది. చోడవరం–అనకాపల్లి రహదారిలో వెంకన్నపాలెం సమీపాన టైల్స్ షాపు ఎదురుగా రోడ్డు దాటుతున్న ఆవుపెయ్యను ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. దీంతో రైతు జమ్మల ముత్యాలు నాయుడు హతాశుడయ్యాడు. చూడిమీద ఉన్న ఆవుపెయ్య కావడంతో కన్నీటి పర్యంతమయ్యాడు. రూ.25 వేల వరకు నష్ట పోయినట్టు వాపోయాడు.

## పట్టణంలో ప్రధాన సమస్యలన్నీ పరిష్కరిస్తా

- వార్డు పర్యటనలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

**చోడవరం:** పట్టణంలో ప్రధాన సమస్యలన్నీ పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. వార్డు పర్యటనలో భాగంగా సోమవారం ఆయన రేవళ్లు, పిల్లావారి తోట ప్రాంతాలను సందర్శించారు. విద్యుత్ కోతలు, కాలువలు, రోడ్లు ఇతర సమస్యలను స్థానికులు విప్ ధర్మశ్రీ దృష్టికి తీసుకొచ్చారు. వాటి పరిష్కారానికి అవసరమైన నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయిస్తామని ఆయన హామీ ఇచ్చారు. పట్టణంలో మెయిన్ డ్రైనేజీ, పలు వార్డుల్లో ఇంటింటికీ కుళాయిల ఏర్పాటు పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పలువురు తమ వ్యక్తిగత సమస్యలు, ప్రభుత్వ పథకాలు మంజూరు విషయమై విన్నవించారు. వీటిపై ధర్మశ్రీ సానుకూలంగా స్పందించారు. సర్పంచ్ బండి నూకాలమ్మ, ఉప సర్పంచ్ పుల్లేటి వెంకట్రావు, ఎంపీటీసీ సూర్యనారాయణ, అరుణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నెహ్రూ, పార్టీ పట్టణాధ్యక్షుడు దేవరపల్లి సత్య, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల రమేష్, ప్రధాన కార్యదర్శి పందిరి శ్రీనువాసరావు పాల్గొన్నారు.



వార్డు పర్యటనలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ





యుజియా స్టెర్లీ పరిశ్రమ ప్రారంభోత్సవానికి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి హెలిపాడ్ వద్ద పుష్పగుచ్ఛం ఇస్తున్న నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు సిహెచ్. సన్యాసిపాత్రుడు

## చకచకా రోడ్డు విస్తరణ పనులు



కాంక్రీట్‌తో నిర్మిస్తున్న ప్రధాన డ్రైనేజీ



యంత్రాలతో డ్రైనేజీ పనులు

**నర్సీపట్నం:** ప్రధాన రోడ్డు విస్తరణ పనులు చకచకా సాగుతున్నాయి. నర్సీపట్నం అబిద్ కూడలి నుంచి పెదబొడ్డేపల్లి పెద్దమదుం వరకు రహదారి విస్తరణ పనులకు రూ.8.30 కోట్లు, డివైడర్ల ఏర్పాటుకు రూ.2.30 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నిధులతో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు ఊపందుకున్నాయి. ట్రాఫిక్ కష్టాల నుంచి ప్రజలకు విముక్తి కలిగించి సాఫీగా ప్రయాణం సాగించేందుకు వీలుగా ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ రోడ్డు విస్తరణకు శ్రీకారం చుట్టారు. అవరోధాలను అధిగమిస్తూ రోడ్డు విస్తరణ పనులను పరుగులు పెట్టిస్తున్నారు. అధికారులు దగ్గరుండి రాత్రింబవళ్లు పనులు చేయిస్తున్నారు.

నర్సీపట్నం మెయిన్ రోడ్డును వందడుగులకు విస్తరిస్తున్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఆరడుగుల లోతు, ఐదడుగుల వెడల్పు డ్రైనేజీని నిర్మిస్తున్నారు. డ్రైనేజీ కాంక్రీట్ పనులు చకచకా సాగుతున్నాయి. ఈ నెలాఖరు నాటికి రోడ్డుకు తుది రూపం తీసుకువచ్చేందుకు అధికార యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన పనులు చేయిస్తున్నారు. రోడ్డు విస్తరణకు అడ్డంకిగా మారిన విద్యుత్ స్తంభాలను తొలగించే పనిలో విద్యుత్ శాఖ సిబ్బంది నిమగ్నమయ్యారు. దీంతో రోడ్డు విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

### నేటి నుంచి వాలీబాల్, కబడ్డీ పోటీలు

**మాకవరపాలెం:** దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్టు తామరం గ్రామానికి చెందిన గంగిరెడ్ల నాయుడు తెలిపారు. స్థానిక పాఠశాల ఆవరణలో ఈ నెల 17 నుంచి జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు, 18 నుంచి ఉత్తరాంధ్ర బాయ్స్ కబడ్డీ పోటీలు నిర్వహిస్తామన్నారు. విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు.

### కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి కృషి చేస్తా

**మాడుగుల రూరల్:** జిల్లాలో కాంగ్రెసు పార్టీ పూర్వ వైభవానికి కృషి చేస్తానని, జిల్లా కాంగ్రెస్ కమిటీ(డీసీసీ) అధ్యక్షుడు బొడ్డు శ్రీనివాసరావు అన్నారు. మాడుగులలో రాజీవ్ గాంధీ, ఇందిరాగాంధీ విగ్రహాలకు సోమవారం పార్టీ నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఆదేశాలతో జిల్లాలో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తానని, పార్టీకి పనిచేసే ప్రతి కార్యకర్త, నాయకునికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. మాడుగుల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పేరపు అప్పన్నదొర, పార్టీ మండలాధ్యక్షుడు పడాల కొండలరావు, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ఏసురాజు, ఎస్సీ సెల్ కన్వీనర్ బుడబండి రాజు, చీడికాడ ఎస్సీ సెల్ కన్వీనర్ చీకటి పరిదేశి, పుట్టా అమరయ్య గుప్తా, పూడి శ్రీనివాసరావు, బాలిబోయిన అప్పారావుయాదవ్, మురికుర్తి అప్పారావు యాదవ్ పాల్గొన్నారు. అంతకు ముందు మోదకొండమ్మ ఆలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన్ను మాడుగుల పార్టీ నేతలు ఘనంగా సన్మానించారు.

## అర్హులైన గిరిజనులందరికీ అటవీ హక్కుపత్రాలు

**నాతవరం:** పోడు సాగు చేసుకుంటున్న గిరిజనులందరికీ అటవీ హక్కు పత్రాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తహసీల్దార్ ఎస్.ఎస్.వి.శ్రీనివాస్‌నాయుడు తెలిపారు. ఆయన సోమవారం తన కార్యాలయంలో సిబ్బందితో సమావేశమై మాట్లాడారు. గతంలో పోడు సాగు చేసుకునే కొంత మందికి అటవీ హక్కు పత్రాలు ఇచ్చామన్నారు. వారందరికీ వైఎస్సార్ రైతు భరోసా సాయాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. 2005 ముందు పోడు సాగు చేసుకుంటున్న వారికి క్షేత్రస్థాయిలో పరిశీలించి హక్కు పత్రాలు ఇస్తామన్నారు. ఈ విషయమై ఇటీవల సరుగుడులో పర్యటించిన కలెక్టరు దృష్టికి ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి తీసుకెళ్లారన్నారు. నాతవరంలో జగనన్నకు చెబుదాంలోనూ సరుగుడు, సుందరకోట పంచాయతీ గిరిజనులు దరఖాస్తులు చేశారన్నారు. పోడు భూములు అభివృద్ధి చేసుకునేందుకు ఉపాధి హామీ పథకంలో 150 రోజులు అదనంగా పని దినాలు ప్రభుత్వం పెంచిందన్నారు. మొదట విడత రీసర్వే చేసిన రెవెన్యూ గ్రామాల్లో రైతులకు ఆన్‌లైన్ పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నామన్నారు. డిప్యూటీ తహసీల్దార్లు చైన్లు, నరేంద్ర, ఆర్‌ఐ హరి, సీనియర్ అసిస్టెంటు డి.కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.



సూచనలు చేస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్‌నాయుడు

## బాల్య వివాహాల కట్టడికి కొవ్వొత్తుల ర్యాలీ



దేవరాపల్లి: కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి



రోలుగుంట: కొవ్వూరులో కొవ్వొత్తుల ప్రదర్శన చేస్తున్న సర్పంచ్ కాంతమ్మ, గ్రామస్తులు

**దేవరాపల్లి:** బాల్య వివాహాలను అరికట్టి మెరుగైన సమాజం నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి సూచించారు. సీడ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో దేవరాపల్లిలో ‘బాల్య వివాహాల రహిత భారతదేశం’ పేరిట సోమవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. రామాలయం నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు ఈ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, తల్లిదండ్రులతోపాటు సహకరించిన వారు శిక్షార్హులవుతారన్నారు. సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గొర్రుపోటు రమాదేవి, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ జి. సంతోషినళిని, సీడ్ ఆర్గనైజేషన్ జిల్లా కోఆర్డినేటర్ ఉషా, పంచాయతీ సెక్రటరీ ఎస్. శ్రీనివాసరావు, మహిళా పోలీస్‌లు ఎస్.కె. మీరాబీ, సంధ్య, ఏఎన్ఎం, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

**రోలుగుంట:** సీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ‘బాల్య వివాహాల రహిత భారతదేశం’ పేరిట సోమవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ చేశారు. కొవ్వూరులో సర్పంచ్ యర్రంశెట్టి కాంతమ్మ, మహిళా సంరక్షణ కార్యదర్శి జి.వరలక్ష్మి ఇక్కడ వైఎస్సార్ విగ్రహం నుంచి వీధుల్లో ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమాలు కొమరవోలు, కె.నాయుడుపాలెం, బుచ్చింపేట, తదితర గ్రామాల్లోనూ నిర్వహించారు. విద్యార్థులు, గ్రామస్తులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అమ్మవు నీవే.. అఖిల జగాలకు..

దేవీ శరన్నవరాత్రోత్సవాలు శోభాయమానంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా రెండో రోజు సోమవారం వివిధ ఆలయాల్లో దుర్గాదేవి అమ్మవారు పలు రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు.

– నర్సీపట్నం, చోడవరం, బుచ్చెయ్యపేట



నర్సీపట్నంలో దుర్గామల్లేశ్వర స్వామి ఆలయంలో బాలత్రిపుర సుందరిదేవిగా దుర్గాదేవి



చోడవరం దుర్గాదేవి ఆలయంలో గాజుల అలంకరణలో..



బుచ్చెయ్యపేట మండలం వడ్డాదిలోని భ్రమరాంబిక సహిత మల్లికార్జునస్వామి ఆలయంలో గాయత్రీదేవిగా